జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 12-6-2024
పేజీలు :8



# ఖమ్మంలో రెండు రోజులు డిప్యూటి సీఎం భట్టి పర్యటన

- తుమ్మల, పొంగులేటితో కలిసి సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష
- 12న పాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ
- మధిర నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- 13న సీతరామ ప్రాజెక్టు పనుల పరిశీలన



5 లో

# బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతం



**ఖమ్మం ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన విద్యా బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక రమణ గుట్టలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, పిల్లలచే ర్యాలీగా, విద్య ప్రాముఖ్యత, ప్రతిఒక్కరు చదువుకోవాలనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. జిల్లా కలెక్టర్ ఇంటింటికి తిరుగుతూ, ఇంట్లో చదువుకొనే పిల్లలు ఉన్నది, ఏ పాఠశాలలో చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని వారి పిల్లలను తప్పనిసరిగా చదివించాలని తెలిపారు. ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, దీని ఫలితంగా ఇటీవలే వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణత పెరిగిందని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను సాధిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య, విద్యార్థులకు అందుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ గా ప్రతి నెల పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని, విద్యార్థుల పురోగతే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు విఫలమైన చంద్రయాన్ ప్రయోగాన్ని మన భారత శాస్త్రవేత్తలు విజయవంతం చేశారని, అటువంటి శాస్త్రవేత్తలు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతో పాటు వారికి అవసరమైన యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఐఐటి, నీట్ ఫలితాల్లో మంచి ప్రదర్శన కనబరుస్తున్నారని, క్రీడా పోటీలలో సైతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధికంగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకునే విధంగా తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అంతకుముందు కలెక్టర్ స్థానిక ఎన్ఎస్పి కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు వచ్చినది అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, క్రొత్తగా ఎంతమంది నమోదు అయ్యింది అడిగి తెలుసుకున్నారు. బడి బాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేయాలని, డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి, తిరిగి చదువుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి పాఠశాలలు పున ప్రారంభం.

**కారేపల్లి,జూన్ 11,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం నేటి నుంచి పున: ప్రారంభం కానున్నాయి.కొత్త విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఐదు రోజుల పాటు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు.సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని 86 ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందజేశారు.కాగా మొత్తం 21500 పుస్తకాలకు గాను 16478 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని,మిగతా పాఠ్య పుస్తకాలను అందుబాటులోకి రాగానే పంపిణీ చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ...మండల పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు,సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని,అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు,ప్రైవేటు కార్పొరేట్

## పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ.



పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత,అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని,బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది విజయ్ కుమార్,మోతిలాల్,రాము తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఆర్టీసీ సేవలు అభినందనీయం

- మజ్జిగ ముగింపు సభలో రూరల్ సీఐ వెంకటేష్
- దాతలకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి





**కల్లూరు జూన్ 11(ప్రజా జ్యోతి):** ప్రయాణికులకు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది అందిస్తున్న సేవలు సేవలు అభినందనీయమని సత్తుపల్లి రూరల్ సీఐ వెంకటేష్ అన్నారు.సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్ నందు వేసవిలో ప్రయాణికులకు 70 రోజులపాటు దాతల సహకారంతో అందించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రయాణికుల ఆరోగ్యమే ముఖ్యమని భావించి వేసవిలో 70 రోజులపాటు కల్లూరు బస్టాండ్‌లో ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ,ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ, కూలింగ్ మినరల్ వాటర్ అందించడం చాలా గొప్ప విషయ మని డిపో మేనేజర్ యు రాజలక్ష్మి సేవలు మరువలేనివి అని అన్నారు. ఏ కార్యక్రమం ఐనా కల్లూరులో ఆర్టీసీ ఆధ్వర్యంలో చేపట్టినా దాతలు ముందుకు వచ్చి విజయవంతం చేయడం చాలా ఆనందకరంగా ఉందని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.దాతలు అందిస్తున్న సహకారం సత్తుపల్లి డిపో మరువలేనిది అని ఆమె పేర్కొన్నారు. మూడు నెలలపాటు కూలింగ్ మినరల్ వాటర్ అందించిన ఆళ్లకుంట నరసింహారావు ను దుస్సాలుతో ఈ సందర్భంగా సత్కరించారు.అనంతరం విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావును లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.70 రోజులు పాటు నిర్విరామంగా ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన దాతల సేవలను వారు కొనియాడారు. గత మూడేళు ్లగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కల్లూరు బస్టాండులో ప్రతి వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచితంగా మజ్జిగ పంపిణీ, కూలింగ్ మినరల్ వాటర్,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్న సత్తుపల్లి డిపో అధికారులను, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి. చందర్రావు, మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు లు అభినందించారు. చివరి రోజు కల్లూరు గ్రామపంచాయతీ వారు ప్రయాణికులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు, పంచాయతీ అధికారి, ఎల్‌డిసి శామ్యూల్, నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, ధారా రంగా, ఉస్మాన్, త్రినాథ్, రాము యాదవ్, రుక్మిణి, దామాల సురేష్, బైర్ల కాంతారావు,దార్ల నరసింహారావు, ఆర్ఎంపి వైద్యులు రాజు,కిషోర్,లైన్స్ క్లబ్ చలువాది.నగేష్, నాగేంద్రబాబు. తదితరులు పాల్గొన్నారు.



# అక్రమార్కుల అవినీతిపై ఉక్కు పాదం

- తామర చెరువు కట్ట పై నిర్మించిన ఫ్రీడమ్ పార్క్ పనుల్లో 3 కోట్ల అవినీతి.....
- కబ్జాకు గురైన భూములను వెలికి తీసి అక్రమార్కుల తాటతీస్తా.
- విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపిస్తా... ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.





**సత్తుపల్లి జూన్11 ప్రజా జ్యోతి.. ఆర్‌సి:** ప్రజలకు ఆహ్లాదం పంచమని ప్రభుత్వం నిధులు ఇస్తే... వాటిని దుర్వినియోగం చేసి సుమారు 3 కోట్ల రూపాయలు అవినీతికి గురి అయ్యాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం అయ్యగారిపేట శివారులో గల తామరచెరువును జల వనరుల అధికారులు, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ ,రైతులు సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు కట్టపై నిర్మించిన ఫ్రీడమ్ పార్క్ ను పరిశీలించారు సిమెంట్ అనేది లేకుండా పనులు చేశారని కనీసం టైల్స్ కింద సిమెంట్ లేకుండా కేవలం మట్టితోనే నిర్మించిన వైనం ప్రజలకు కళ్ళ కట్టినట్లుగా కనిపిస్తున్నది. తామరచెరువుపై ఫ్రీడం పార్క్ నిర్మించి 18 నెలలు కావచ్చిందని కనీసం నిర్మాణ పనుల్లో ఏమాత్రం నాణ్యత లేదని డబ్బు కోసమే పనులు చేశారని నాసిరకం తూము నిర్మించినారని... నిమజ్జనం చేసే ప్రాంతంలో మెట్లు నాసిరకంగా ఉన్నాయని , పార్క్ నిర్మాణ పనులు కూడా పూర్తి అవకుండా బిల్లులు తీసుకున్నారని వీటిపై విజిలెన్స్ ఎంక్వైరీ పెట్టి విచారణ జరిపిస్తామన్నారు. దీనిలో భాగంగా అధికారులు రైతులతో కలిసి పట్టణంలోని వేశ్యకాంతల చెరువు, తామర చెరువు, గాడిదల వాగు ను పరిశీలించిన ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే టైం కబ్జాలకు గురైన చెరువుల పరివాహక ప్రాంతాలను ఇతర భూములను వెలికి తీసి దీనికి సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని మా ప్రభుత్వంలో ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తానని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు. ఈ పరిశీలనలో ఎమ్మెల్యే వెంట చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు కమల్ పాషా దోమ ఆనంద్ కొప్పుల నరేందర్ రెడ్డి గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి పింగళి సామేలు రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డే తులసమ్మ మృతదేహానికి నాయకుల ఘన నివాళి.



**కారేపల్లి,జూన్11,ప్రజాజ్యోతి:** సింగరేణి మండల మాజీ ఎంపిపి, జడ్పీటిసి ,వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ విశ్వనాథపల్లి గ్రామ నివాసి ముత్యాల సత్యనారాయణ అత్త వడ్డే తులసమ్మ (90) విశ్వనాథపల్లి గ్రామంలో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.తులసమ్మ మృత దేహానికి ముత్యాల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ అడ్డగొడ ఐల్లయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అజ్మీరా వీరన్న,తాతా వెంకటేశ్వర్లు పాల్గొనగా, సమాచారం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడాయా రాములు నాయక్ , ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ ముత్యాల వెంకట అప్పారావు ను ఫోన్లో పరామర్శించారు.

# బిఆర్ఎస్ పార్టీకి డొంకెన రవీందర్ రాజీనామా.



**కారేపల్లి,జూన్ 11,ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఆ పార్టీ నాయకులు డొంకెన రవీందర్ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి మండలంలో క్రియాశీలకమైన పాత్రను పోషించిన ఆ పార్టీ నాయకులు రవీందర్ వ్యక్తిగత కారణాలతో బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు.పార్టీ కార్యకలాపాలలో తనకు సహకరించిన మండల ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్పింగ్ హాండ్స్ సహకారంతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థినికి లాప్టాప్ బహుకరణ

**ఖమ్మం ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి :** హెల్పింగ్ హాండ్స్, ఖమ్మం సభ్యులు మద్దినేని ప్రసాదరావు, కమల ల ఆర్థిక సౌజన్యంతో డిగ్రీ చదువుతున్న యేగినాటి హారిక కు 40 వేల రూపాయల విలువగల లాప్టాప్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ చేతుల మీదుగా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అందజేశారు. మద్దినేని ప్రసాదరావు 80 సంవత్సరాలు పూర్తి చేసుకుని 81 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హారిక అవసరాన్ని గుర్తించి లాప్టాప్ ను అందజేయడం శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాదరావు, కమల దంపతులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. హారిక బాగా చదువుకుని అభివృద్ధి లోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ బాధ్యులు కొంగర పురుషోత్తమరావు, రాయల నరసింహారావు , యలమద్ది వెంకటేశ్వర్లు ( వైవి) , మద్దినేని రవి, సీనియర్ జర్నలిస్టు మాధవరావు యెగినాటి పాల్గొన్నారు.



## మనస్థాపంతో యువతి ఆత్మహత్య

**ఎర్రుపాలెం, జూన్ 11, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని మోలుగుమాడు గ్రామానికి చెందిన షేక్ రెహానా బేగం తండ్రి మాబు సాహెబ్ 23 సంవత్సరాలలు మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో ఆత్మహత్య చేసుకుంది. ఎర్రుపాలెం మండల సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం షేక్ రెహానా బేగం తను గతంలో ప్రేమించిన యువకుడు రంగాపురం గ్రామం వీరులపాడు మండలం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఇస్లావత్ క్రాంతి కుమార్ గతంలో వేరొక అమ్మాయిని వివాహం చేసుకున్నందున సదరు రెహానా బేగం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టగా అట్టి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదై క్రాంతి కుమార్ రిమాండ్ నిమిత్తం జైలుకు వెళ్ళగా, సోమవారం అనగా 10 తేదీన నా బెయిల్ పై విడుదల అయిన విషయం తెలిసిన రెహానా బేగం మనస్థాపం చెంది మంగళవారం ఉదయం ఆరున్నర గంటల సమయంలో తన ఇంటిలో ఎవరు లేని సమయంలో చున్నీతో రేకుల పైపుకి ఉరి వేసుకొని చనిపోయినది. ఇట్టి సంఘటనపై తన తండ్రి అయినా మాబు సాహెబ్ రిపోర్టు ఇవ్వగా ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్ వో సి అందజేసిన ఎమ్మెల్యే

**కారేపల్లి,జూన్11,ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పఫదిలోని పేరుపల్లి గ్రామానికి చెందిన ఎల్ల సతీష్ ,కుమారుడు చైత్రన్(7) కాళ్లకు స్పర్శ జ్ఞానం కోల్పోయి, చికిత్స చేయించుకుంటున్నాడు. ఈవిష యంలో కాంగ్రెస్ మండల నాయకుడు మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎల్ల సతీష్ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కలిసి, తన కుమారుడు చైత్రన్ ఆరోగ్య పరిస్థితిని వివరించారు . ఆరోగ్య సంరక్షణ ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు ఏదైనా ఆర్థిక సాయం చేయమని



కోరారు.వారి సమస్య విన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి 65000 /- రూపాయలు ఎల్ వో సి చెక్కును అందించారు. తనను కష్ట కాలంలో అదుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, అందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకుడు నాగేశ్వరరావుకు ఈ సందర్భంగా సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం

**ఘనంగా ద్వితీయ వార్షికోత్సవం.**

**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని కొత్తూరు తండా గ్రామంలో గల సీతారామచంద్రస్వామి దేవాలయములో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం జరగగా ఈ వేడుకను తిలకించటానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్వహణ కమిటీ ఎండోమెంట్ శాఖ ఇన్చార్జి ఈవో, కే. వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలను ఆలయ పూజారి బానోత్ రవీందర్ పర్యవేక్షణలో నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభమై విశ్వసేన పూజ, పంచ కావ్య ఆరాధన, ప్రాసన నిత్య హెూమం, ధ్వజ అవరోహణము,



పూర్ణాహుతి, అర్చన అనంతరం అభిజిత్ శుభ ముహూర్తాన శ్రీరామ చంద్రుల వారికి సీతమ్మ తల్లి తో ఘనంగా కళ్యాణం నిర్వహించారు. ప్రత్యేక హెూమ కార్యక్రమంలో సురేష్ స్వామి శిరీష, జరపల నెహ్రూ సంధ్య, దారావత్ ఈరియా సరోజా, బానోత్ రమేష్ మౌనిక దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని దాతలు బానోతు రవీందర్ సురేష్ స్వామి ల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహమూర్తులతో గ్రామోత్సవాన్ని పురవీధుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లాకావత మోహన్, దారావత్ నాగేంద్రబాబు, ధారావత్ హిరాలాల్, ధారావత్ అంజయ్య, బానోత్ వీరభద్రు, ఇస్లావత్ యువరాజ్ ,సాపావట్ సుక్య , బానోతు నాగరాజు, లక్ష్మణ్, రాజు నాయక్ భక్తులు గ్రామస్తులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పదంలో ఆదర్శంగా నిలిచిన రాఘవపురం గ్రామం

**మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం**

**చింతకాని. జూన్ 11 ప్రజా జ్యోతి :** మండలంలో రాఘవపురం గ్రామపంచాయతీ మండల ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు తెలిపారు ఆదివారం గ్రామంలో దొబ్బల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన. అల్లుడు చింత నిప్పు ప్రవీణ్, కుమారుడు దొబ్బల దినేష్ వారి ఇంటి దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది, 2,50,000 తో నిర్మించిన వాటర్ ప్లాంట్... గ్రామంలోని ప్రజలందరికీ తాగునీటి సమస్య లేకుండా ఫ్లోరైడ్ భారీ నుండి కాపాడేందుకు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు అంతేకాకుండా రాఘవపురం గ్రామంలో ప్రజలందరూ కూడా చైతన్యవంతు లని చెప్పవచ్చు ఊరుని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సర్పంచ్ని పార్టీలకతీతంగా కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇలాంటి మంచి మనసున్న అటువంటి ప్రజలు గ్రామంలో ఉంటే గ్రామ అభివృద్ధి చెందుతుందన్నారు అనంతరం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఆ కుటుంబాన్ని గ్రామ ప్రజలు అభినందించారు, గ్రామంలో ఇతర ప్రాంతాల్లో




స్థిరపడ్డవారు గ్రామానికి ఎంతో కొంత వివిధ రూపాలలో సహాయ సహకారాలు అందించాలని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు కోరారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొనపర్తి గోవిందరావు కొల్లి సీతయ్య సింగారపు సత్యనారాయణ అబ్బూరి మహేష్ దొబ్బల బాబు దొబ్బల సీతారామయ్య దొబ్బల నారాయణ దొబ్బల మురళి నున్న మురళి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనానికి చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, స్థానిక రమణగుట్ట రజక వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించారు. అద్దె ఇంట్లో వసతుల లేమితో నిర్వహిస్తున్న పాఠశాలకు వెంటనే స్థల గుర్తింపు చేసి, భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. రెవిన్యూ అధికారులతో సర్వే చేపట్టి తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా విద్యా ధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.



## నేడు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటన

**చింతకాని. జూన్ 11 ప్రజా జ్యోతి:** చింతకాని నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిర శాసనసభ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క పర్యటన మండలంలో ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ఓ ప్రకటన తెలిపారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు లింక్ రోడ్లను పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టారు మండలంలో మిగిలిన లింకు రహదారులు వందనం నుండి పుట్టకోటకు, రేపల్లెవాడ, నుండి నేరడ, పాతర్లపాడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెయ్యటానికి హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు, మండల అనుబంధ సంఘ అధ్యక్షులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాని జయప్రదం చేయాలని కోరారు

# ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేటు కు దీటుగా విద్యార్థులను చేర్పించాలి జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్





**ఖమ్మం ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి:** ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలని, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బడి బాట, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పూర్తిపై విద్యాశాఖ, ఇంజనీరింగ్, మండల సమాఖ్యలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి, బడీడు పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని అన్నారు. గుర్తించిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పన, ఇంగ్లీష్ మీడియం బోధనపై అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతోనూ సమావేశం నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకొని అప్ గ్రేడ్ అవుతున్న ఐదు నుంచి ఆరు సంవత్సరాల వయసున్న చిన్నారు లందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనితో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ, విద్యా బోధన, పై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ మిగిలిన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వారంలోగా పనులన్నీ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా సంఘాలే పనులు చేపట్టాలని, నిధుల మంజూరు విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆయన తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు యూనిఫామ్స్ విద్యాశాఖ అధికారులు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. పాఠశాలల్లో శానిటేషన్ సంబంధించిన పనులు చేపట్టాలని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి అన్ని వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్నచోట పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సైతం మరింత బలోపేతం చేయాలని సూచించారు. పాఠశాలల పునఃప్రారంభం రోజున పాఠశాలలను అరటి, మామిడి ఆకులతో అలంకరణ చేయాలని, పండుగ వాతావరణం స్పూరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల ప్రవేశం, ఆవరణలో వీధిదీపాల ఏర్పాటుచేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, జడ్పి సీఈఓ ఎస్. వినోద్, డీఆర్డీఓ ఆర్. సన్యాసయ్య, డిఐఇఓ రవిబాబు, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, బి.సి. వెల్ఫేర్ అధికారి జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. విజయలక్ష్మి, పంచాయతీరాజ్, మునిసిపల్, ఆర్ అండ్ బి ఇఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మనవడు భీమ్రావ్ యశ్వంత్ అంబేద్కర్ చేతులు మీదుగా నెల 16న ఖానాపురం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన వివిధ ప్రజాసంఘాల నాయకులు**



**ఖమ్మం జూన్ 11 ప్రజా జ్యోతి:** ఖానాపురం హవేలి పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక మరియు ఖానాపురం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జూన్ 16 ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ఖానాపురం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ గారి మనవడు అయినటువంటి భీమ్రావ్ యశ్వంత్ అంబేద్కర్ చేతులమీదుగా ఆవిష్కరణ జరగబోతుంది దీనికి సంబంధించిన కరపత్రాలను డక్క ముక్కుల విజయ్ కుమార్ అధ్యక్షతన బుద్దిస్ట్ శోభా నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించటం జరిగినది . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకండి రాంబాబు మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణకు సాక్షాత్తు అంబేద్కర్ మనవడే హాజరు కావడం చాలా సంతోషకరమని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తద్వారా మహనీయుడు యొక్క ఆలోచనలను ప్రజలకు అందించవచ్చని అన్నారు . ఖమ్మం పట్టణం నందు దళిత బహుజనలు ఐక్యమయేందుకు ఈ సభ జరగాలని అందుకు బహుజన కులాలు ఐక్యమై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు . ముదిరాజు నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజు , మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ , గూడూరు సీతామాలక్ష్మి , సాదు మాల్యాద్రి , మారోజు వీరన్న కూతురు మారోజు దిశ అయ మరియు బహుజన నాయకులు పెద్దలు ఎందరో హాజరవుతున్నారు . ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం మనందరి బాధ్యత అని అన్నారు . పూలే సంస్థ నాయకులు విజయ్ కుమార్ , డక్కల సంఘం నాయకులు కన్నె రామారావు , సకలజనుల పార్టీ జాతీయ నాయకులు బాపట్ల రామ్మూర్తి , కంటెస్టింగ్ ఎంపీ ఆంతోనీ సురేష్ , తోట శ్రీను , మాల సంఘం జిల్లా అధ్యక్షులు కనకయ్య , తెలంగాణ ఉద్యమ నాయకులు దాసరి శ్రీను , చాకిడేవు దెబ్బ జక్కుల రామారావు , మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ , ధార వెంకయ్య , మారెళ్ళు దానిలు , కొంగర శీను తదిరులు పాల్గొన్నారు .

## శ్రీ వనమా వెంకట అప్పారావు జన్మదినం సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించిన జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు





**ఖమ్మం జూన్ 11 ప్రజా జ్యోతి:** ప్రఖ్యాత ఆడిటర్ శ్రీ వనమా వెంకట అప్పారావు 84వ జన్మదిన పురస్కరించుకొని వారి వారి ఆరోగ్య దృష్ట్యా ఇంటికి వెళ్లి చాలువాతో ఘనంగా సత్కరించి కేకు తినిపించి అభినందించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు శ్రీ వనమా సూరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ కల్వకుంట్ల గోపాల్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు శ్రీ మిట్టపల్లి రవి, తెరాస నాయకులు డోకుపర్తి సుబ్బారావు, బిజెపి నాయకులు కుంకిమళ్ళ మృత్యుంజయ గుప్తా, శ్రీ గుణకం లక్ష్మీనారాయణ, లయన్స్ క్లబ్ వైశ్య సంఘం నాయకులు శ్రీ నందమూరి వెంకట సుబ్బారావు, గ్రానైట్ ఫ్యాక్టరీ అధినేత శ్రీ పాల్వాయి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**కౌలు రైతులకు రైతు బరోసా ఇవ్వాలి**

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు**

**సిపిఎం వైరా పట్టణ సభ్యుల రాజకీయ క్లాసులు ప్రారంభం.**

**వైరా, జూన్ 11 (ప్రజా జ్యోతి):** సిపిఐ(ఎం) వైరా పట్టణ పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక మదు విద్యాలయంలో జరుగుతున్నవి. మంగళవారం జరిగిన రాజకీయ క్లాసులకు పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఉదయం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు వర్తమాన రాజకీయాలు బోధించారు. నేడు అధికారం దక్కించుకొనే విధంగా దేశ రాజకీయాలు ఉన్నాయని, అధికారం కోసం ప్రజాసమస్యలు గాలికి వదిలేశారని, ఎన్నికలో గెలుపు కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. భారత వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివేయ బడుతుందని, వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పెరుగుతున్న వేడి వలన వ్యవసాయ పంటల దిగుబడులు తగ్గిపోతున్నాయని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వెంటనే ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మధ్యాహ్నం మతం-మతోన్మాదం క్లాసు వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీందర్ బోధించారు. బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచుతుందని, లౌకిక రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అన్నారు. ఈ క్లాసుల్లో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వేంకటయ్య, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



# నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

**అలియా స్కూలులో ప్రారంభోత్సవ కార్యక్రమం..**

**హాజరుకానున్న నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం**

వేసవి సెలవులు ముగిశాయి. బడులు తెరుచుకోనున్నాయి. హైదరాబాద్ జిల్లాలో బుధవారం అన్నీ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరం షురూ కానుంది. జిల్లాలో 768 పాఠశాలలు ఉన్నాయి. 1,34,476 మంది విద్యార్థులు ఉన్నారు. ఇప్పటికే అన్నీ ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు, నోట్ బుక్స్ వంద శాతం పంపిణీ చేశామని హైదరాబాద్ డీఈఓ రోహిణీ తెలిపారు. యూనిఫామ్‌లను కూడా పంపించామని చెప్పారు. కాగా నాంపల్లిలోని అలియా ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఇన్‌చార్జి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరు కానున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో చేరికల్ని ప్రోత్సహించడానికి ప్రారంభించిన బడిబాట కార్యక్రమం జూన్ 19 వరకు కొనసాగనుంది. కాగా, పాఠశాలలు ఎప్పటిలాగానే ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారు. డ్రాపౌట్లు లేకుండా పాఠశాలల్లో హాజరుశాతం పెంచడానికి పేరెంట్స్ కమిటీలు, విద్యా కమిటీలు, స్థానిక స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.అంతేకాదు ప్రతీనెల నాల్గో శనివారం 'నో బ్యాగ్ డే' అమలు చేయనున్నారు.

**బస్సుల సంఖ్య పెంచండి**

మహాలక్ష్మి పథకంతో ఇప్పటికే ప్రయాణికులతో బస్సులు నిండిపోతున్నాయి. ఈ ప్రభావంతో బస్సుల రాకపోకల్లోనూ ఆలస్యమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో నేటి నుంచి స్కూల్స్ ప్రారంభమవుతున్నాయి. సమయానికి చేరుకోవాల్సిన విద్యార్థులకు ఇప్పుడు బస్సులో ప్రయాణం కష్టంగా మారనుందని శేఖర్ అనే విద్యార్థి తెలిపాడు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బస్సుల సంఖ్య పెంచాలని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీకి విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.



# ఖమ్మంలో రెండు రోజులు డిప్యూటీ సీఎం భట్టి పర్యటన



**ఖమ్మం ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి :** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఖమ్మంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 12, 13న మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సాగునీటి ప్రాజెక్టుల పనుల పరిశీలన, అధికారులతో సమీక్షతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాలనపై ప్రత్యేక ద్రుష్టి సారించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన సీతరామ ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సంకల్పంతో ఇప్పటికే సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డితో కలిసి పలు మార్లు రాష్ట్ర సచివాలయంలో సమీక్షలు నిర్వహించారు. కాగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాజెక్టును ఈ నెల 13న మంత్రులతో కలిసి సందర్శిస్తారు. అధికారులు కాగితాల్లో చూపించిన పురోగతి, వాస్తవ స్థితిని పరిశీలించిన ఆనంతరం అక్కడే అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి దశ దిశ నిర్దేశం చేయనున్నారు. పట్టువదలని విక్రమార్కుడిగా ఇందిరా, రాజీవ్ సాగర్ (సీతరామ) ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భట్టి చాల పట్టుదలతో ముందుకు సాగుతున్న నేపత్యంలో అధికారులు సైతం ఇందుకు తగ్గట్టుగా మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశారు.

**పర్యటన సాగుతుందీలా:**

రెండు రోజుల పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఇలా పర్యటిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేయనున్నారు. ఆతరువాత ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, విద్య, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో శాఖల వారీగా సమీక్ష చేస్తారు. మధ్యాహ్నం 3 30 గంటలకు మధిర నియోజకవర్గం చింతకాని మండలం వందనం-పుట్టకోట, పాతర్లపాడు-గోవిందపురం గ్రామాల మధ్యన పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ నెల 13న ఖమ్మం నుంచి ఉదయం 8.30 గంటలకు సీతరామ ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరుతారు. ఉదయం 10గంటలకు దుమ్ముగూడెంకు చేరుకొని సీతరామ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. సీతరామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ రెగ్యులేటర్, ఆశ్వారావుపేట మండలం బిజి కొత్తూర్లోని పంప్ హౌజ్, కెనాల్, ముల్కలపల్లి మండలం పంప్ హౌజ్-2, కమలపురం మండలం పూసుగూడెం లోని పంప్ హౌజ్-3, కెనాల్స్ పనులను పరిశీలిస్తారు. అలాగే కమలపురం వయా పాల్వంచ, కొత్తగూడెం, జూలూరుపాడు మీదుగా ఎన్కూర్ లింక్ కెనాల్ పనులను తనిఖీ చేయనున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వైరా, జూన్ 11 ( ప్రజా జ్యోతి):** వైరా మండల పరిధిలోని పులిగుండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద మంగళవారం పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పదవ తరగతి పూర్తి చేసుకుని 23 వసంతాలు పూర్తవడంతో ఒక్కసారిగా కలుసుకున్న వారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను,చిలిపి చేష్టలను గుర్తు చేసుకుని ఎంతో సరదాగా గడిపారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో పులిగుట్ట దేవాలయ పరిసరాలన్ని సందడిగా మారాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చిన్నతనంలో విద్యనభ్యసించిన పాఠశాలను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. చిన్నతనంలో తమతో పాటు చదువుకుని ప్రస్తుతం ఈ లోకంలో లేనటువంటి విద్యార్థులకు నివాళులు అర్పించారు. అనంతరం ఒకరికొకరు గిఫ్ట్ ప్యాకెట్స్ అందించుకొని,విందులో పాల్గొన్నారు. గద్దల లక్షాద్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్ కుమార్,నాగేశ్వరరావు,పర్వీన్, శ్రీవాణి ,కృష్ణవేణి, వెంకట్రావు, రవి,శైలజ,కుష్మావతీ,కవిత, తోట నరసింహారావు, తెనాలి నరసింహారావు, కిరణ్, నాగమణి, మజీద్, సురేష్, లక్ష్మి, కృష్ణయ్య, కృష్ణవేణి,అలీమ తదితరులు పాల్గొన్నారు.